కనుజాబియా''
అవి నాలోనికి మాటుకు పోయింది
ఆత్మలో స్థిరపడ్డవి.
ధనక కిరణ సమూహాలలో
నిబిడీకృతమై ఉన్నాయి గదా,
సహస్ర వర్ణమయ రంగరింపులు,
మమ్మల్ని దిగ్భ్రాంతిచేసే పలు వన్నెలు.
నీ తలపుల నుండి వచ్చినవే
నే చేసిన చిత్రాలన్నీ.
నీవు లేని చిత్రాలు నాలో లేవు గదా, స్వామి!
చిత్రించిన నన్ను మర్చిపోయి
నిన్నే ధ్యానించి తీరాలి.
నేను నామ మాత్రుడనే గదా!
నీ అమృత హస్తంతో దీవించిన చిత్రాలు,
చూచిన వారిని
మోక్షమార్గం వైపుకు మరలిస్తాయి.
నా ద్వారా

ఇలా జరుగనివ్వు, ప్రభూ....
నన్ను కారణ భూతునిగా చెయ్యి.
నాలో ప్రవహించేది
నీ భగవదనుగ్రహమే.
అంత మాత్రాన,
నే దేవుని
ప్రతి రూపాన్ని కాను - భక్తుడను.
చెప్పినట్లుగ చేసే విధేయుడను.
నీరు ప్రవహించినంత మాత్రాన,
నీటి పంపు
నీటిని సృష్టించినదనలేము.
నీరు పారేందుకు మార్గమే
నీటి పంపు చేసేది గదా!

సముద్ర గర్భంలోనే ఉన్నాయి
అమృత భాండాలు, కామ ధేనువులు.

నీలోనే లీనమై ఉన్నాయి -
ఉషస్సులు, సాయం సంధ్యలు.
అంతర్వహి ప్రకాశాయ స్వామి!
చిత్రాలలో నీ వెలుగు చోటు చేసికొన్నది
అందుకే ఈ
ఈ బాష్పాంజలులు - కృతజ్ఞతాభివందనం

నిత్య సేవలు చేస్తూ,
నీ నీడనే
అంటిపెట్టుకొని ఉండాలని -
నీ ఆస్థానంలో
ఓ చిత్రకారునిగా ఉండిపోవాలనే,
మరో జీవితాశయాన్ని
తీర్చవా భాస్కరా!

**- పద్మశ్రీ డా॥ ఎస్.వి. రామారావు**



## తగిన బహుమతి

పూర్వ కాలంలో టిబెట్‌లో ఒక రాజు వుండేవాడు. తిండి విషయంలో అతనికి ఒక చిత్రమైన అలవాటుండేది. పంచభక్ష్య పరమాన్నాలు పెట్టినా అందులో చేపల కూర లేకపోతే పస్తయినా వుండేవాడు కానీ తినేవాడు కాదు.

ఇలా వుండగా ఒక సంవత్సరం తీవ్ర అనావృష్టి పరిస్థితి ఏర్పడింది. దేశంలోని నదులు, వాగులు, చెరువులు ఎండి పోయాయి. అటువంటప్పుడు చేపలు ఎక్కడ దొరుకుతాయి. అందువల్ల చేపల కరవు ఏర్పడింది. రాజుగారు చేపల కూర, లేకపోతే అన్నం ముట్టరు గదా! దానితో రాజుగారు పస్తులుండక తప్పలేదు. నీర సించి మంచం పట్టారు. ఏమి చేయాలో తోచక మంత్రులు, సామంతులు తలలు బద్దలుకొట్టుకుంటున్నారు.

చివరకు "రాజుగారికి" చేపలు తెచ్చి ఇచ్చినవారికి కోరిన బహుమతి అని చాటింపు వేయించారు. గ్రామాలలో కూడా ప్రచారం చేయించారు.

ఈ విషయం తెలుసుకున్న ఒక రైతు తాను విదేశాల నుంచి తెప్పించుకున్న 'ఉప్పుచేప' వున్న విషయం గుర్తుకొచ్చి అది రాజుగారికి బహూకరించి మెప్పు పొందాలనుకున్నాడు. ఆ 'ఉప్పుచేప'ను తీసుకుని కోటకు వెళ్ళాడు. దేవుడు వర మిచ్చినా పూజారి వరమివ్వాలి గదా!

రాజ భవనం గేటు వద్ద వున్నగుమస్తా లోనికి పోబోతున్న ఆ రైతును ఆపి,

"ఏయ్ పల్లెటూరి బైతా! ఎక్కడికి కళ్ళు మూసుకుపోతున్నావ్?" అని గద్దించాడు.

"నే...నా...రాజుగార్ని చూడాలి"

"ఎందుకు?"

"అబ్బే. మరేం లేదు. ఆయనకు బహూకరించడానికి చేపను తెచ్చాను" అన్నాడు రైతు నసుగుతూ.

"చేపా! అయితే ఇలా ఇచ్చి వెళ్ళు. లోపలికి పంపిస్తాను" అన్నాడు గుమస్తా, చేప ఇస్తే బహుమతి వస్తుందన్న విషయం, మనసులో పెట్టుకుని.

"అలా కాదు, నేనే అందజేయా లనుకొంటున్నాను"

"అయితే, ఆ చేపను అమ్ముతావా? కోరినంత ధనం ఇస్తాను" అన్నాడు గుమస్తా బతిమాలుతున్నట్టుగా.

ప్రయత్నం విఫలం కావడంతో గుమస్తా కాళ్ళ బేరానికి వచ్చాడు. రాజు గారిచ్చే బహుమతిలో సగం ఇస్తే, పోనిస్తా నంటూ బేరం పెట్టాడు.

అందుకు రైతు అంగీకరించాడు. గుమస్తాకు బుద్ధి చెప్పాలని లోపల అను కుని గుమస్తా చేయమన్నట్టు ప్రమాణం చేసి మరీ నమ్మకం కలిగించాడు రైతు.

రైతు గేటు దాటి రెండడుగులు లోనికి వేసి వెను దిరిగి "నీ పేరు తెలియదు. బహుమతి పంచుకోవడం తరువాత కష్టమవుతుంది. అందుకని నీ పేరు చెప్పు" అని అడిగాడు.

ఎగిరి గంతేసిన గుమస్తా "నా పేరు "ఏకాక్షి" ఇక్కడ ఎవరినడిగినా చెబు తారు" అన్నాడు. రైతు భవనంలోకి వెళ్ళాడు.

చేపను తెచ్చిన విషయం నౌకర్లు రాజుగారి చెవిని పడవేయగానే రాజు గారికి ఎక్కడలేని సత్తువ వచ్చింది. ముఖం కళకళలాడింది. ఏమి బహుమానం కావాలో కోరుకొమ్మని కబురు చేశాడు రాజుగారు.

"కొరడా దెబ్బలు కావాలి" అని రైతు సమాధానం చెప్పి పంపాడు.

ఈ మాటలు వినగానే రాజుగారికి నవ్వాగలేదు. "ఏమిటి? కొరడా దెబ్బలా? పిచ్చివాడా ఏమిటి?" అని పగలబడి నవ్వి, ఆ రైతును తన దగ్గరకు తీసుకురమ్మని నౌకర్లను పంపించాడు.

రాజుగారి దగ్గర కూడా రైతు అదే విధంగా కోరాడు. తప్పని సరై రాజు అంగీ కరించి, కొరడాతో తేలికగా కొట్టమని నౌకర్లతో చెప్పాడు.

నౌకర్లు రైతును నేలపై పరుండ బెట్టి కొరడాలతో మెల్లిగా కొట్టసాగారు. అయిదు వందల దెబ్బలు పూర్తికాగానే, ఇంక నా వంతు చాలు" అంటూ హఠాత్తుగా లేచి నిలబడ్డాడు రైతు.

అందరికీ ఆశ్చర్యం వేసింది. విచిత్ర మైన వ్యక్తిలా వున్నాడే అనుకున్నారు. "అయితే మిగిలినవి ఎవరి వంతు?" అని ప్రశ్నించారు నౌకర్లు.

అప్పుడు రైతు జరిగిన సంగతంతా చెప్పి, మిగిలిన బహుమతి గుమస్తా "ఏకాక్షి"కి ఇవ్వమని కోరాడు.

రాజుకు ఈ విషయం తెలిసి మండి పడ్డాడు. 'ఏకాక్షి'ని పట్టుకురమ్మని నౌక ర్లను పంపించాడు.

తనకు లభించబోయే బహుమతిని గురించి గుమస్తా కలలు గంటూ వుండగా నౌకర్లు అక్కడకు వచ్చి "రాజుగారు రమ్మంటున్నారు" అని చెప్పారు. ఆ కబురు వినగానే గుమస్తా ఎగిరి గంతేసి నడిచాడు.

"బహుమతిలో సగం ఇమ్మన్నావం టగా" అడిగాడు రాజు.

"అవును" అన్నాడు అతను.

"ఇదిగో వంతు అయిదు వందల కొరడా దెబ్బలు, గట్టిగా కొట్టండి" అదే ఇతనికి తగిన బహుమతి అన్నాడు రాజు.

**('టిబెట్' జానపద కథ)**

**- ప్రశాంత్**